nipuna
Every Wednesday Free Supplement
05.
10 జూలై 2024
పేజీలు 8

### కీ హోల్ సర్జరీ

చెన్నైలోని అపోలో క్యాన్సర్ సెంటర్‌కు చెందిన డాక్టర్లు ప్రపంచంలోనే మొదటిసారి కనుబొమ్మ నుంచి కీ హోల్ సర్జరీ చేసి మెదడు లోపల ఉన్న కణితిని మే 21న విజయవంతంగా తొలగించారు. 44 ఏండ్ల ఓ మహిళ బైక్ ప్రమాదంతో ఆస్పత్రిలో చేరారు. ఆమెకు పరీక్షలు చేస్తున్న సమయంలో మెదడు లోపల ఉండే సెరిబ్రల్ కార్టెక్స్‌లో కణితి ఉన్నట్టు డాక్టర్లు గుర్తించారు. రక్తనాళాల మధ్యన, మనిషి మాటలు, కదలికలను నియంత్రించే ప్రాంతంలో ఈ కణితి ఉంది. దీంతో కొత్త రకమైన కనుబొమ్మ ద్వారా కీ హోల్ సర్జరీ చేసి కణితిని తొలగించారు.

# చేద్దాం హార్డ్ వర్క్.. సాధిద్దాం బ్యాంక్ క్లర్క్

**6128 ఖాళీలతో ఐబీపీఎస్ నోటిఫికేషన్ వెలువడింది. బ్యాంకింగ్ రంగంలో క్లర్క్, పీవోలకు నోటిఫికేషన్ ఇదివరకు వెలువడిన విషయం తెలిసిందే. ఇది వాణిజ్య బ్యాంకుల్లో ఖాళీల భర్తీకి వెలువడిన నోటిఫికేషన్. సాధారణంగా జూన్, జూలై మధ్యలో నోటిఫికేషన్‌లు వెలువడటం, అక్టోబర్, డిసెంబర్‌లలో పరీక్షలు నిర్వహించడం ఐబీపీఎస్‌కు పరిపాటి. బ్యాంకింగ్ రంగంలో కెరీర్‌ను ఎంచుకోవాలనే వారికి ఇది గొప్ప అవకాశం. క్లర్క్ పరీక్ష ద్వారా సొంత రాష్ట్రంలో ఉద్యోగం చేసుకునే అవకాశం, మంచి జీతభత్యాలు, సమాజంలో గౌరవం లభిస్తాయి. ఈ పరీక్షకు ఎలా సన్నద్ధం కావాలో తెలుసుకుందాం..**

## ఐబీపీఎస్ క్లర్క్-2024 ప్రిపరేషన్ ప్లాన్



- బ్యాంక్ పరీక్షలకు ప్రిపేరయ్యేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. బ్యాంక్ జాబ్ సాధించాలంటే ముందుగా సిలబస్, పరీక్ష సరళి, పుస్తకాలు, ఇతర మెటీరియల్స్ వంటి వాటిపై కచ్చితమైన అవగాహన ఉండాలి.

**పరీక్ష స్వరూపం**

- ఈ పరీక్ష రెండు దశల్లో ఉంటుంది.
  1) ప్రిలిమినరీ
  2) మెయిన్స్
- ఈ జాబ్‌లకు ఇంటర్వ్యూ లేదు.

**ప్రిలిమినరీ**


- దీనిలో మూడు విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగం 20 నిమిషాల వ్యవధితో మొత్తం 60 నిమిషాల సమయం ఉంటుంది.

1) **క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్:** ఈ విభాగంలో 35 ప్రశ్నలు, 35 మార్కులు కేటాయించారు.
2) **రీజనింగ్ ఎబిలిటీస్:** దీనిలో కూడా 35 ప్రశ్నలు, 35 మార్కులు ఉంటాయి.
3) **ఇంగ్లిష్ లాంగ్వేజ్:** దీనికి 30 ప్రశ్నలు, 30 మార్కులు కేటాయించారు.

**మెయిన్స్**

- ఇది ప్రధాన పరీక్ష. దీనిలో మొత్తం 190 ప్రశ్నలకు 200 మార్కులు కేటాయించారు.

| ప్రశ్నలు | మార్కులు | సమయం |
|---|---|---|
| 1) క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ | 50 -50 | 45 ని. |
| 2) రీజనింగ్ అండ్ కంప్యూటర్స్ | 50 - 60 | 45 ని. |
| 3) ఇంగ్లిష్ లాంగ్వేజ్ | 40 - 40 | 35 ని. |
| 4) జనరల్ అవేర్‌నెస్ | 50- 50 | 35 ని. |
| మొత్తం | 190-200 | 160 ని. |




- ప్రిలిమినరీ, మెయిన్స్‌లో నెగెటివ్ మార్కింగ్ ఉంది. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కులు కోత విధిస్తారు.

**ప్రిపరేషన్ ప్లాన్**

- ఐబీపీఎస్ క్లర్క్ పరీక్ష సరళి ఇతర పరీక్షల కంటే భిన్నంగా ఉంటుంది. దీనిలో క్వాంట్స్, రీజనింగ్‌లో హెచ్చుస్థాయి ప్రశ్నలు అధికంగా ఉంటాయి. బ్యాంకింగ్ పరీక్షల్లో సమయం చాలా కీలకం. కాబట్టి తక్కువ సమయంలో ఎక్కువ స్కోరు చేసే అంశాలపై అధికంగా ఫోకస్ చేసి చదవాలి.

**అంశాల వారీగా..**

**క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్**

- ఈ విభాగం ప్రిలిమ్స్, మెయిన్స్‌లలో కామన్ సబ్జెక్ట్. కాబట్టి రెండు దశలకు ఉమ్మడిగా ప్రిపేర్ కావడం ఉత్తమం. క్వాంట్స్‌ను సరైన వ్యూహంతో, పక్కా ప్రణాళికతో సన్నద్ధం అయితే మంచి ఫలితం వస్తుంది. ఇందుకు క్వాంట్స్ సిలబస్‌ను క్షుణ్ణంగా పరిశీలించడం, 6-8 టాపిక్స్‌పై పూర్తి అవగాహన సాధించడం, నిత్యం స్పీడ్ మ్యాథ్స్ ప్రాక్టీస్ చేయడం వంటివి చేయాలి.
- ఈ విభాగం నుంచి శాతాలు, వడ్డీ, లాభ-నష్టాలు, మిశ్రమాలు, సింప్లిఫికేషన్స్, పని-దూరం, సమయం, సంఖ్యా వ్యవస్థలు, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ అన్ని మెథడ్స్, డేటా సఫిషియన్స్ వంటి ముఖ్యమైన చాప్టర్లపై ఎక్కువ ఫోకస్ చేస్తే 80 శాతం నుంచి 90 శాతం మార్కులు సాధించవచ్చు.

**చదవాల్సిన పుస్తకాలు**

1) ఆర్ఎస్ అగర్వాల్
2) అరుణ్ శర్మ
3) తరుణ్ గోయల్

- ఈ విభాగంలో మంచి మార్కులు రావాలంటే కింది చిట్కాలను పాటించాలి.

1) క్వాంట్స్‌లో బేసిక్స్ నుంచి స్టాండర్డ్ స్థాయి వరకు ఉన్న ముఖ్యమైన మెథడ్స్‌ను రోజువారీ ప్రాక్టీసులో క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేయాలి.
2) ఈ విభాగానికి సమయ పాలన చాలా కీలకం. కాబట్టి వేగాన్ని పెంచడానికి స్క్వేర్లు, క్యూబ్‌లు, చతురస్రాలు వంటివి నిత్యం సాధన చేయాలి.
3) వీలైనన్ని ఎక్కువ మోడల్ ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయాలి.
4) డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ నుంచి 60 శాతం ప్రశ్నలు వస్తాయి. కాబట్టి దీనిలో అన్ని మోడళ్లను ప్రాక్టీస్ చేయాలి.
5) ప్రిలిమ్స్-మెయిన్స్‌లో కామన్‌గా వచ్చే అంశాలను ఎంచుకొని సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.

**రీజనింగ్**

- ఈ విభాగం కూడా ప్రిలిమ్స్-మెయిన్స్‌లలో కామన్ టాపిక్. మార్కులు పెంచుకోవడానికి ఈ విభాగం కీలకం. బ్యాంక్ పరీక్షల్లో రీజనింగ్ హెచ్చుస్థాయిలో ఉంటుంది. వివరణాత్మక రీజనింగ్, స్టేట్‌మెంట్స్ ఆధారిత ప్రశ్నలు అధికంగా ఉంటాయి. కాబట్టి ఈ విభాగంలో ఎక్కువ ప్రశ్నలు వచ్చే టాపిక్స్‌ను ఎంచుకొని వాటిపై ఫోకస్ చేస్తే సరిపోతుంది.
- ఈ సెక్షన్ నుంచి ప్రిలిమ్స్‌లో సంఖ్యా-సిరీస్, కోడింగ్-డికోడింగ్, దిశలు, పజిల్స్, సిలాజిసం, సీటింగ్ అరెంజ్‌మెంట్స్, అసమానతలు, రక్తసంబంధాలు, ర్యాంకింగ్ వంటి అంశాలు కీలకం. మెయిన్స్‌లో సీటింగ్ అమరిక-పజిల్స్, అసమానతలు, సిలాజిసం వంటి హెచ్చుస్థాయి ప్రశ్నలు వస్తాయి.

**దీనిలో మంచి మార్కులు రావాలంటే..**

1) రీజనింగ్ టాపిక్స్‌ను రోజు 3-4 గంటల పాటు ఔపాసన పట్టాలి.
2) దీనిలో 6-8 టాపిక్స్‌ను ఎంచుకొని ప్రిపేర్ కావాలి.
3) సాధారణ రీజనింగ్, స్టేట్‌మెంట్ ఆధారిత రీజనింగ్ అంశాలపై పట్టు సాధించాలి.
4) ప్రతిరోజు రెండు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేయాలి.
5) నిత్యం పజిల్స్, సీటింగ్ అరెంజ్‌మెంట్స్ అంశాలపై అవగాహన పెంపొందించుకుంటే మంచి మార్కులు సాధిస్తారు.

**చదవాల్సిన పుస్తకాలు**

1) ఆర్ఎస్ అగర్వాల్- వెర్బల్-నాన్ వెర్బల్ రీజనింగ్
2) ఎంకే పాండే- అనలిటికల్ రీజనింగ్
3) టైరా- లాజికల్ రీజనింగ్

**కంప్యూటర్స్**

- ఈ విభాగం కేవలం మెయిన్స్‌లో మాత్రమే వచ్చే అంశం. దీనిలో నుంచి కంప్యూటర్ బేసిక్, జనరేషన్, ఇన్‌పుట్-అవుట్‌పుట్ అంశాలతో పాటు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), ఏఐ, బ్లాక్ చెయిన్ మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్‌లో కంప్యూటర్ల నిర్వహణ, బ్యాంకు మొబైల్ యాప్‌లు వంటివి కీలకం.
- కంప్యూటర్స్ కోసం 'TMH' పబ్లికేషన్స్ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుంది.

**ఇంగ్లిష్ లాంగ్వేజ్**

- ఈ విభాగం ప్రథమ ప్రధాన విభాగాల్లో వచ్చే అంశం. ఇంగ్లిష్‌లో కాన్సెప్టువల్ క్లారిటీపై దృష్టి పెడితే నైపుణ్యత మెరుగుపడుతుంది. వేగంగా చదవడం, అంశాన్ని అర్థం చేసుకోవడం, ప్రశ్నలకు జవాబులను గుర్తించడం ఈ విభాగానికి కావాల్సిన ముఖ్య లక్షణం.
- ఈ విభాగం నుంచి వ్యాసం, రీడింగ్ కాంప్రహెన్షన్స్, స్పెల్లింగ్ లోపం, క్లోజ్ టెస్ట్, వ్యాకరణం, వాక్య పునరుద్ధరణ, ఇడియమ్స్, పదబంధాలు, పదజాలం, జంబుల్డ్ సెంటెన్స్, పదమార్పిడి, ఖాళీలను పూరించడం వంటివి కీలక అంశాలు.

**అధిక మార్కుల కోసం..**

1) దిన పత్రిక, మ్యాగజైన్లు, ఇంగ్లిష్‌లో కరెంట్ అఫైర్స్ వంటివి క్రమం తప్పకుండా చదవాలి.
2) ఇంగ్లిష్ లాంగ్వేజ్ విభాగానికి రీడింగ్ కాంప్రహెన్షన్, వ్యాకరణం, పదజాలం కీలకం. వీటిని మెరుగుపరచుకోవాలి.
3) ఫాస్ట్ రీడింగ్ అండ్ సాల్వింగ్ పద్ధతిని ప్రయోగించాలి.
4) ఆంగ్ల వార్తాపత్రికల్లో వచ్చే అంశాలను సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
5) మోడల్ ప్రశ్నపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

**చదవాల్సిన పుస్తకాలు**

1) హై స్కూల్ ఇంగ్లిష్ గ్రామర్- రెన్ అండ్ మార్టిన్
2) ఆబ్జెక్టివ్ ఇంగ్లిష్- అరిహంత్ పబ్లికేషన్స్
3) వర్డ్ పవర్ మేడ్ ఈజీ- నార్మన్ లెవిస్
4) ది హిందూ- వార్తా పత్రిక

### జనరల్ అవేర్‌నెస్

- ఈ విభాగం కేవలం మెయిన్స్‌లో మాత్రమే వచ్చే అంశం. జీకే, బ్యాంకింగ్, ఆర్థిక అంశాలపై పట్టు సాధించాలి. కరెంట్ అఫైర్స్ వంటి అంశాలపై సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి. పై అంశాలను విడివిడిగా చదవాలి. ప్రిపరేషన్ ప్రారంభం నుంచి మెయిన్స్ ఎగ్జామ్స్ వరకు ఈ సెక్షన్‌ను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాలి.
- ఈ విభాగం కోసం బ్యాంకింగ్ రంగంపై అవగాహన పొందాలి. బ్యాంకుల ఏర్పాటు, చరిత్ర, రకాలు, ఆర్‌బీఐ గురించి, మానిటరీ పాలసీ, బ్యాంకుల విలీనాలు, కమిటీలు, వినియోగదారుల సేవలు, మొబైల్ బ్యాంకింగ్ సేవలు, వివిధ బ్యాంక్ యాప్‌లు, వడ్డీ రేట్లు, బ్యాంకుల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు వంటివి చదవాలి.



- ఆర్థిక రంగంలో 2024-25 బడ్జెట్, 15వ, 16వ ఆర్థిక సంఘం, జీఎస్టీ రేట్లు, వ్యవసాయ, పారిశ్రామిక, సేవ రంగాల విస్తరణ, అభివృద్ధి, భారత్-ఇతర దేశాల ఆర్థిక సంబంధాలు కీలకం.
- కరెంట్ అఫైర్స్‌లో జాతీయ, అంతర్జాతీయ అంశాలు, 18వ లోక్‌సభ ఎన్నికలు, భారతరత్న, పద్మ అవార్డులు, ముఖ్యమైన రోజులు, పుస్తకాలు, రచయితలు, క్రీడాంశాలు, అంతర్జాతీయ సంస్థలు, సదస్సులు, జీ7, జీ20, జీ4, బ్రిక్స్, ఎస్‌సీవో, ఆసియాన్, నాటో, యూఎన్ఎస్‌సీ, క్వాడ్ వంటివి కీలకం.

**అధిక మార్కుల కోసం..**

1) వార్తాపత్రికల్లో వచ్చే అంశాలను చదివి సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
2) బ్యాంకింగ్, ఆర్థిక అంశాలపై అవగాహన ఏర్పరచుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

**మధుకిరణ్**
డైరెక్టర్
ఫోకస్ అకాడమీ
హైదరాబాద్
9030496929

